# బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు సస్యశ్యామలం

- బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్ట్ నీటితో చెరువులు నింపుతా
- నల్లగొండ మండలంలో ఎన్నికల ప్రచారం



నల్లగొండ రూరల్: కంచనపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్, నవంబర్ 25 : బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాలు సస్యశ్యామలంగా మారయని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి మండలంలోని గ్రామాల్లో గల చెరువులు నింపుతానన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రతి గ్రామంలో రూ. కోటి పైగా నిధులు వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. నల్లగొండ నియోజకవర్గాన్ని ఇప్పటికే రూ.1,400 కోట్లతో అభివృద్ధి చేస్తున్నానని, బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే అభివృద్ధి మరింత చెందుతుందన్నారు. 20 ఏళ్లుగా ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసి మంత్రిగా చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధి శూన్యమని, ఇక్కడ ఓట్లు అడిగే అర్హతను కోల్పోయారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రైతులు, మహిళలు, యువత, వృద్ధులు ఇలా ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

### మరోసారి అధికారంలోకి పాత పథకాలతో పాటు కొత్తవి..

మూడోసారి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకవస్తే పాత పథకాలు యధావిధిగా కొనసాగించడంతోపాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి రూ లక్ష నుంచి రెండు లక్షలకు, ఆసరా పింఛన్ రూ. 5 వేలకు ప్రభుత్వం పెంచనున్నట్లు చెప్పారు. పేదవాడి కడుపు నింపేందుకు సీఎం కేసీఆర్ ఆలోచనలు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి కడుపులు నింపుతున్నారన్నారు. కానీ కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే పేదోని కడుపు నింపడం కాదు స్కాంల పేరుతో వారి కడుపులు కోడతారని అన్నారు. నల్లగొండలో కోమటిరెడ్డి గెలిస్తే పదవి అడ్డం పెట్టుకుని ఖాళీ జాగాలు లేకుండా కబ్జా చేస్తారని అన్నారు. ఇండ్లు, ఖాళీ జాగాలు కబ్జాలకు గురి కాకుండా ఉండాలంటే ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా, అభివృద్ధి అలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు

### గ్రామాల్లో ఘన స్వాగతం

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి మండలంలోని కంచనపల్లి, దీపకుంట, కాకుల కొండారం, దొనకల్లు, కుదావన్‌పూర్ ,చెన్నుగూడెం, గుండ్లపల్లి గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు స్వాగతం పలికి మద్దతు పలికారు. మహిళలు బొట్టు పెట్టి హారతిచ్చి మరోసారి భూపాలన్నకే ఓటు అని నినదిస్తూ కారు గుర్తుకు ఓటేస్తామని ప్రకటించారు. ఆయా కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేశ్, సర్పంచులు మన్నె కృష్ణార్జున్ రెడ్డి, చింతపల్లి జయమ్మ , వెంకటేశ్వర్లు, దూదిపాల జాన్ రెడ్డి, గుండెబోయిన శ్రీలత, పంతంగి సరిత, వీరమల్ల జానకమ్మ, రాజుపేట మల్లేశ్‌గౌడ , మాజీ వైస్ ఎంపీపీ నారబోయిన భిక్షం, గుండెబోయిన జంగయ్య, కాసర్ల విజయ రెడ్డి, శ్రీనాథ్ ,వెంకటగిరి , కొప్పోలు విమలమ్మ, డాక్టర్ సుహాస్, హరీశ్ గౌడ్, నర్సిరెడ్డి, ఎన్న అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



కంచనపల్లిలో ప్రచారానికి హాజరైన జనం

## బీఆర్ఎస్‌లో చేరికలు



ఎమ్మెల్యే కంచర్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మామిళ్లగూడెం,మేళ్లదుప్పలపల్లి వాసులు

నల్లగొండ : మండలంలోని మేళ్ల దుప్పలపల్లిలో ఎరుకతాసరిత యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లయ్య గౌడ్, సత్తమ్మ, అంజయ్య, నరహరి, స్వప్న, ఆలకుంట్ల రాజు, మంజుల, బోగరి ప్రకాశ్, సంధ్య, ఏరుకొండ పద్మ, లలిత, నవీన్, నడ్డి ఎల్లమ్మ, అంజయ్య యాదవ్, మామిళ్ల గూడెం మాజీ సర్పంచ్ పెరిక కిషన్, అర్బన్ కాలనీ వాసులు మల్లూరి సాయి, పందిరి శ్రీను, ఇందిరమ్మ కాలనీ వాసులు కొమ్మగోని నరేశ్, కాశి, నగేశ్, గుంటి సాయి, నిఖిల్‌తో పాటు పెద్ద శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు చేసిన తాను రెండోసారి నల్లగొండ ఎమ్మెల్యేగా గెలవబోతున్నానని,రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు చింతల యాదగిరి, సర్పంచ్ మని మద్దె పద్మావతి, రవీందర్, సైదులు, బీఆర్ఎస్ ఎస్సీ మండలాధ్యక్షుడు మామిడి ఎల్లయ్య, ఉప సర్పంచ్ కోమటిరెడ్డి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడాలి : వీసీ గోపాల్‌రెడ్డి





సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 25 : స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం రాజ్యాంగ విలువలను పరరిక్షించాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి సూచించారు. ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీలల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ కొప్పుల అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి : ఆర్‌డీఓ రవి



మాట్లాడుతున్న నల్లగొండ ఆర్డీఓ రవి

రామగిరి, నవంబర్ 25 : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని నల్లగొండ ఆర్డీఓ రవి సూచించారు. నల్లగొండలోని కేపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపీఓల శిక్షణలో ఆయన మాట్లాడారు. ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. అనంతరం ఎన్నిల విధుల రీసోర్స్‌పర్సన్స్ ఆర్.వెంకటరమణతోపాటు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకు కోమటిరెడ్డి చేసిందేమీ లేదు

- బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు శంకర్

తిప్పర్తి, నవంబర్ 25: 20 యేండ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దళితులకు ఎలాంటి సాయం చేయలేదని బీఆర్ఎస్ ఎస్సీసెల్ జిల్లా నాయకులు ఆదిమల్ల శంకర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆ సంఘం జిల్లా నాయకుడు కందుల లక్ష్మయ్యతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో దళితులకు న్యాయం జరిగిందన్నారు. 20 యేండ్లుగా జరుగని అభివృద్ధిని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఐదేండ్ల చేశాడన్నారు. సమావేశంలో జాకటి బాలయ్య, ఆనంద్, ఊదరి నవీన్, కిన్నెర రఘు, సైదులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే మైనార్టీలకు సంక్షేమ ఫలాలు : అనీస్ ముక్తదర్



మీర్‌బాగ్ కాలనీలో ప్రచారం చేస్తున్న మైనార్టీ నాయకుడు ముక్తదర్

నల్లగొండ, నవంబర్ 25: బీఆర్ఎస్‌తోనే మైనార్టీలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆ పార్టీ నేత అనీస్ ముక్తదర్ అన్నారు. నల్లగొండలోని మీర్‌బాగ్ కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి నల్లగొండలో కంచర్ల భూపాల్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఆయన వెంట 29వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు అఖిల్, వగ్గు గణేశ్, జమాల్, నాజిమ్, అనూస్, హఫీజ్, నయీం, గఫార్, షమీమ్, అశ్వక్, ఆబ్రేజ్, యూసర్, జాని పాల్గొన్నారు.

# ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారం

నల్లగొండ, నవంబర్ 25 :నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. నల్లగొండ 17వ వార్డు పద్మానగర్ కాలనీలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 60 ఏండ్లలో చేనేతల గురించి ఏ ఒక్క ప్రభుత్వమూ ఆలోచన చేయలేదని ఒక్క కేసీఆర్ మాత్రమే చేనేతల గురించి ఆలోచించి వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పున్న గణేశ్, దత్త గణేశ్, వనం చంద్రశేఖర్, మూడవేణు, చెరుపల్లి ప్రకాశ్, చక్ర వర్తి శ్రీనివాస్, గంజి రాజేందర్, దినేశ్ యాదవ్ , జెల్ల మధు, దొంత రవి, పోశం గిరి, పున్న సత్యం, రాపోలు నీలకంఠం, మిర్యాల కిరణ్, కైరంకొండ అరుణ్,కైరంకొండ శివశంకర్, రాపోలు ప్రభాకర్, గంజి వెంకన్న, మూఢ శేఖర్, జెల్ల వంశీ, అన్వర్, రేగట్టె జానయ్య పాల్గొన్నారు.

- తిప్పర్తి : మండలంలోని సిలార్‌మియాగూడెంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు యర్రమాద నరేందర్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తరువాత సిలార్‌మియాగూడెం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మండల కేంద్రంలోని సైదబావి గూడెంలో శనివారం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు కందుల లక్ష్మయ్య, తండు నర్సింహగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కట్టా సూర్య ప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి



తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు